

# ముక్కు

బెంగాలీ: వనఫూల్

తెలుగు: ఆర్. లక్ష్మీదేవి

ముక్కు (అందం) శక్తి తోటే క్లియోపాత్రా పెద్ద పెద్ద వీరుల హృదయాల్ని గాయపరిచిందని అంటారు. అలాగే మన (దేశం) వూరిలోని సార్థక నామధేయుడైన పీర్ పాంచూ గోపాల్ హృదయం కూడా ముక్కుని చూసే గాయపడింది.

శ్రీ పాంచూ గోపాల్ అయిబ్ ఒక ఆఫీసులో సెక్షన్ కి హెడ్డు. అతనంటే ఆఫీసులో అందరికీ హడలు. ఒక్క గణేశ్ ప్రసాద్ అయిబ్ కి తప్ప. అయిబ్ ఇంటి పేరు చూసే ఆ కుర్రాడంటే పాంచూ గోపాల్ కి ప్రత్యేకమైన అభిమానం. ఆ ఇంటిపేరు వున్న వాళ్ళు ఎవరైనా సరే అతనికి కొంచెం weakness. దుర్గాలత ఇంటర్వ్యూ చేసినప్పుడే ఆ కుర్రాడు నచ్చాడు. బటర్ ఫ్లై లాంటి మీసం ఎక్కువ నచ్చక పోయినా అతని మాటలు, చురుకుదనం, అద్భుత మైన దస్తూరీ చూసి ముగ్ధుడయ్యాడు. పేరు కూడా బాగుంది. గణేశ్ ప్రసాద్ అయిబ్. కాని క్రమక్రమంగా ఆ మంచి అభిప్రాయం తగ్గిపోతూ వచ్చింది. కుర్రాడిని ఇంట్లో పిలిచే పేరు పింగ్‌పింగ్ట! ఒక రోజు ఆ కుర్రాడు వదులైన లాల్చీ, మడీదార్ పైజామా, లక్నోవాలా వేసుకొనీ కాబూలీ జోళ్ళు వేసుకుని ఆఫీసుకి రావడం చూసేడు. అతనిని పిలిచి, "చూడుబాబూ, ఇది ఆఫీసు. మీ డ్రాయింగు రూము కాదు, మీ అత్తవారిల్లూ కాదు. వేసుకుంటే పాంటూ, షర్టూ వేసుకో అవి లేక పోతే గౌరవంగా బెంగాలీ పెద్దమనిషి లాగా పంచే, లాల్చీ వేసుకో. ఫ్యాషను చూపించడానికిది జాగా కాదు.

"దీని గురించి ఏమైనా రూలుందా?" అన్నాడు పింగ్‌పింగ్ ఆమాటవిని స్తంభించిపోయేడు పాంచూ గోపాల్. బాబు. తనకి రూల్సు గురించి చెబుతున్నాడా!

"ఈ ఆఫీసులో నామాటే రూలు. ఏంచెప్పేనో అలా చెయ్యి. లేకపోతే నీ ఉద్యోగం వూడుతుంది"

"ఇది చాలా ఆశ్చర్యగా వుందే" అని కోపంతో పళ్ళు కొరుకుతూ కుర్రాడు వెళ్ళిపోయాడు.

ఇది జరిగిన ఆరేడు రోజులకి పాంచూ బాబుఒక రోజు సినిమా చూడ్డానికి వెళ్ళేడు.హఠాత్తుగా అతని ముందు సీట్లోనే పింగ్ పింగ్ కూర్చోడం చూసేడు. సిగరెట్ తాగుతున్నాడు. తనని చూసి, కాలుతున్న సిగరెట్టు తోటే చెయ్యెత్తి పలకరించేడు. కాని సిగరెట్టు పారేయ్యలేదు. తన ముఖం మీదకి పొగ వదులుతూ ఒకదాని తరువాత ఒకటి సిగరెట్లు కాలుస్తునే వున్నాడు. పాంచూగోపాల్ ఏమీ అనలేక ముఖం ముడుచుకొని కూర్చున్నాడు. వీడు నిజంగా అయిబ్ వంశానికి కళంకం అనడానికి సందేహం లేదు అనుకున్నాడు.

మర్నాడు ఆఫీసుకి వెళ్ళగానే ఆ కుర్రాడుని పిలిపించేడు.

"చూడు నిన్ను టెంపరరీ వ్యాండుగాతీసుకున్నాం. కాని నీ పని నడవడి నాకు బొత్తిగా నచ్చడం లేదు. నువ్వు ఇంకేదైనా వుద్యోగానికి ప్రయత్నించు మేము నీ ఉద్యోగం పర్మెనెంటు చెయ్యం".

పింగ్‌పింగ్ తీవ్రంగా కొన్ని క్షణాలు అతని వేపు చూసేడు. ఆ తరువాత సెంటు రాసిన రుమాలొకటి జేబులోంచి తీసి ముఖం తుడుచుకున్నాడు. దాని తరువాత చిరునవ్వు నవ్వి" చాలా థాంక్సు". అని

నమస్కారం చేసి వెళ్ళిపోయేడు. పాంచూ గోపాల్ ఏ మాట్లాడ లేక కూర్చోండి పోయేడు. నాలుగైదు రోజుల తరువాత పింగ్ పింగ్ చేసిన పని ఇంకా ఆశ్చర్యకరం. ఆఫీసు కొచ్చి" నేను ఇంకో ఉద్యోగం సంపాదించేను. అది ఈ ఉద్యోగం కంటె మంచిది.జీతం రెండింతలు. పని దీనికి సగం. దొరల ఫర్మ్. అయితే మీరు రికమండ్ చెయ్యకపోతే ఆ ఉద్యోగం రాదు. నేను దరఖాస్తు రాసి తెచ్చేను. మీరు రికమండ్ చెయ్యండి". అన్నాడు.

అతని ధైర్యం (మొండితనం, దమ్ములు) చూసి పాంచూ గోపాల్ విశ్శేష్ముడయేడు.

"సారీ, రికమెండ్ చెయ్యలేను."

కనుబొమ లెత్తి కోపంగా చూస్తూ "అదేమిటి?" అన్నాడు.

"లేదు.నేను అబద్దాలు రాయలేను" అన్నాడు పాంచూ గోపాల్.

పింగ్ పింగ్ విసురుగా బయటికి వెళ్ళిపోయేడు.

ఆ మర్నాడు ఆఫీసుకి కూడా రాలేదు. పాంచూగోపాల్ 'అమ్మయ్య బతికేను' అని నిట్టూర్చేడు. కాని మూడు రోజుల తరువాత మళ్ళీ ఆ నిట్టూర్పు లోపలికి తీసుకో వలసి వచ్చింది. ఆ రోజు పొడుగు కవరులో అతని పేర ఒక ఉత్తరం వచ్చింది. కవరువిప్పితే, అందులో ఆరోజు పింగ్ పింగ్ రికమెండ్ చెయ్యమని తెచ్చిన దరఖాస్తు, ఆడవాళ్ళ దస్తూరీతో ఒక ఉత్తరం వున్నాయి.

ప్రియ పాంచూ,

నన్ను ఈపాటికి పూర్తిగా మర్చిపోయేవనే అనుకుంటాను. మర్చిపోవడమే సహజం. నువ్వు మర్చిపోయి వుంటే నిన్ను తప్పు పట్టలేను. నన్ను ఎంతో మంది మరిచిపోయేరు. నీ చెయ్యిపట్టుకునే మొట్టమొదట (రొంపి) ఒడ్డులేని నదిలో దూకేను. నువ్వు నా చెయ్యి వదిలేసి వెళ్ళిపోయేవు. కాని నేను ఒడ్డుకి చేరలేక పోయాను. చాలా మంది వచ్చి నా చెయ్యపట్టుకున్నారు. మళ్ళీ వదిలేసి వెళ్ళిపోయేరు. ఇలాగే జరుగుతోంది. పురుషులు తామరాకు లాంటి వారు. వాళ్ళ వంటి

మీదగాని, మనస్సుల్లోగాని నీళ్ళు నిల డవు, ఆఖరికి కన్నీళ్ళు కూడా. నువ్విప్పుడు గౌ వనీయమైన పదవిగల వాడివయేవు. నాతో ఎలాం విసంబంధం వుండేదో అంతా మరచిపోయేవ . ఏదో అనవసరమైన గొడవంతా రాస్తున్నా ను. అసలు ఈ ఉత్తరం ఎందుకు రాస్తున్నాన ఆ సంగతి ముందు చెబుతాను. పింగ్ పింగ్ ా కొడుకు. వాడి తండ్రి ఎవరో నికరంగా చెప్పలే ను. కాని నా ఉద్దేశంలో నువ్వే వాడి తండ్రివి. అ దుకనే వాడి ఇంటి పేరు అయిబ్ అనే పెట్టేను అందుచేత మీ ఆఫీసులో ఉద్యోగం దొరికింద విని చాలా సంతోషించేను. కాని వాడూ, వా పనీ నీకంత నచ్చలేదనీ, వాడికి నోటీసు ఇచ్చే వి విన్నాను. ఇంకో ఆఫీసులో వాడు ఉద్యోగం స పాదించేడు కాని నువ్వు సిఫార్సు చెయ్యక పో అది వాడికి దొరకదు. దరఖాస్తు దీనితో జతచేసిప ంపుతున్నాను. దయచేసి సిఫార్సు చెయ్యి. వాడు నా ఒక్కగానొక్క కొడుకు. వాడే నా ు ఆధారం. వాడు సంపాదించకపోతే నేను ఉపవాసాలు చెయ్యాలి. ఎందుచేతంటే నేనిప్పుడు అసమర్థురాలిని. సంపాదించలేను దయచేసి కొంచెం సిఫార్సు చేసిపెట్టు బంగార ం కదూ!

ఎంతో ప్రేమతో
నీ
సుశీ.

కింద ఎడ్రసు రాసి వుంది. హోడ్ కాటా సందు ...సు.

ఉత్తరం చదివి నిశ్శబ్దంగా కొంత సేపు కూర్చుండి పోయేడు. అతని కళ్ళ ముందు ముప్ఫయి ఏళ్ళకిందట జరిగిన సంఘటన సినిమా రీలు తిరిగింది. అతనికి స్పష్టంగా రెండో అంతస్థులో ఒక కిటికీ దగ్గర పదహారేళ్ళ సుశీల నిల్చున్నదృశ్యం కనిపించింది. తమల పాకు లాంటి ముఖం. దాని మధ్య సంపెంగమొగ్గలాంటి ముక్కు. అతనికి ముందు ఆ ముక్కే కనిపించింది. ఆ ముక్కు చూసే ముగ్ధుడయి పోయేడు. ఆ ముక్కు మీద చిన్న కవిత రాయిడం కూడా జ్ఞాపకం వచ్చింది. కొంచెం సేపు దరఖాస్తు వేపు కనుబొమలు ముడిచి మాస్తూ వుండి పోయేడు. ఆ తరువాత గట్టిగా సిఫార్సు చేస్తూ రాసేశాడు.

రెండు రోజుల తరువాత సాయంకాలం పాంచూగోపాల్ హోడ్ కాటా సందుకి వెళ్ళి, వెతికి వెతిక సుశీల ఇల్లు పట్టుకున్నాడు. ఒక పనిమనిషి కనిపిస్తే, "సుశీల ఇక్కడే వుంటుందా?" అని అడిగేడు.

"అవును"

"పింగ్‌పింగ్ ఇంట్లో వున్నాడా?"

"లేదు. అతను బయటికి వెళ్లేడు. రాత్రి పన్నెండు గంటలకి ముందు తిరిగిరాడు".

"సుశీలకి చెప్పు పాంచూ గోపాల్ బాబు వచ్చేడని"

పనిమనిషి కొద్దిసేపు తరువాత అతన్నిలోపలికి తీసుకెళ్ళింది. తల మీదుముసుగు వేసుకున్న ఒక మధ్య వయసు స్త్రీ వచ్చి పాంచూగోపాల్ కాళ్ళకి నమస్కారం చేసింది.

అతను నిశ్చేష్టుడయేడు.

"ఇదేమిటి, సుశీలా, తలమీద ముసుగెందుకు? తీసెయ్యి".


సుశీల కొన్ని క్షణాలు తలవంచుకొని నిలబడింది. ఆ తరువాత ముసుగు తీసేసింది. పాంచూ గోపాల్ బాబు భయపడి పోయేడు.

ఆ ముక్కు లేదు.

ఆ జాగాలో పెద్ద గొయ్యి!

# అద్దంలో స్నేహం

– అపర్ణ. వై.
X 'A'



<u>ఆవాహన:</u>
స్నేహమా! స్నేహమా!
వెలిగిపో

నీటిలోని ఉప్పులా
నిలిచిపో

స్నేహం తెచ్చేది
సుఖం
స్నేహం పెంచేది
సంతోషం

స్నేహం పంచేది
ఆప్యాయత
స్నేహం ఇచ్చేది
అనురాగం

స్నేహమా!
వెళ్ళిపోకు
నా నుండి
దూరంగా
మిగిలిపో మిగిలిపో
ఎన్నాళ్ళకైనా
చెదరక కదలక

స్నేహమా!
నీకు నా
వందనం, బంధనం!
నిలిచిపో, నిలిచిపో!
కంటిలో పాపలా
ఇంటిలో వెలుగులా.

<u>విసర్జన:</u>
స్నేహమా! స్నేహమా!
తొలగిపో, తొలగిపో!
కరిగిపో కాలంలా
చెరిగిపో స్వప్నంలా

స్నేహం చేయించేది
త్యాగం
స్నేహం తెచ్చేది
దుఃఖం

వెళ్ళిపో వెళ్ళిపో
నానుండి
దూరంగా
రావద్దు రావద్దు
మరల నా దరికి

స్నేహమా!
నీకు
నా సలాం.